

ఆదిలాబాద్‌లో నిమజ్జనానికి తరలిన భారీ వినాయక విగ్రహం

- జజ్జన'కరి' 'జలా'రే!
- జిల్లా అంతటా ఘనంగా నిమజ్జనం
- శోభాయాత్రకు ప్రజల నీరా'జనం'
- నేత్రపర్వంగా ఏకదంతుని యాత్ర
- భక్తజన సంద్రమైన పుర వీధులు..
- ప్రత్యేక ఆకర్షణగా మట్టి గణపతులు
- ఆటపాటలతో వినాయకుడికి వీడ్కోలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- నిమజ్జనంలో పలు చోట్ల అపశ్రుతులు
- అడుగడుగునా పోలీసుల నిఘా..

-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 7 సెప్టెంబర్ 2025 | ■ 16 పేజీలు




కరి ముఖునికి..

# గంగమ్మ లాలీ

వినాయకా.. సెలవిక..!

# బైబై గణేశా..

వెళ్లి రావయ్యా! మళ్లీ రావయ్యా...

ఏ రూపంలో కొలిచినా కోరిన వరాలిచ్చే కొండంత దేవుడు. ఆది పూజలందుకునే లంబోదరుడు మనలను వీడి శనివారం జలప్రవేశం చేశాడు. ఆట పాటలను చూసి ప్రసన్నుడయ్యాడు.. భక్తులు సమర్పించిన కుడుములు, లడ్డూలు కడుపారా ఆస్వాదించాడు... గణపతి వీడ్కోలు వేడుకలు సైతం అంబరాన్నంటాయి.. వీధులన్నీ భక్తజనంతో కిక్కిరిశాయి.. అట్టహాసంగా జరిగిన నవరాత్రులు ముగిశాయి.. తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు గంగమ్మ ఒడికి చేరాడు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఊరేగింపుల మధ్య వినాయకుడిని నిమ్జనం చేశారు.. 'గణపతి బప్ప మోరియా... వచ్చే యేడాది మళ్లీరా.." అంటూ ఆదిదేవుడిని సాగనంపారు. అధికారుల ఏర్పాట్లు, పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆదివారం తెల్లవారుజాము వరకు కొనసాగింది.



# కవిత ఎమ్మెల్సీ ఆర్ఎస్పీకి

- గులాబీ అధినేత కేసీఆర్ డిసైడయ్యారని పార్టీ శ్రేణుల టాక్
- ఇటీవలే ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి కవిత రాజీనామా
- బైపోల్ వచ్చే ఛాన్స్
- ఇంకా ఆమోదం పొందని రాజీనామా

తెలంగాణలో మరో ఉప ఎన్నిక రానుంది. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఆ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కవిత ఇటీవల రాజీనామా చేయడంతో త్వరలోనే ఆమె ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక ఖాయమని తెలుస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కవిత బీఆర్ఎస్ నేతలతో విభేదించి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ కార్యాలయానికి పంపించారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. దీంతో కవిత రాజీనామా ఆమోదం పొందితే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక అనివార్యంగా మారనుంది.

ఇచ్చోడ తహసీల్దార్, ఆర్ఐ

# సస్పెన్షన్




ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ రాజర్షి షా



16

## జిల్లాలో పార్టీ పటిష్టతకు పాటుపడాలి

- పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన
- సేవాగ్రామ్‌సందర్శనకు వెళ్తూ ఆదిలాబాద్‌లో పార్టీ శ్రేణులతో మాట్లాడిన మంత్రి సీతక్క

# జునేర మహివీష్‌కు బెస్ట్ టీచర్ అవార్డు

ఉట్నూర్‌లోని న్యూ విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న జునేర మహివీష్ ఉత్తమ టీచర్ అవార్డు అందుకొన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రికగ్ నైజేడ్ స్కూల్ మ్యానేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బెస్ట్ టీచర్ అవార్డును అందజేశారు.



## విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
- ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ -16లో

# అమెరికా పత్తి వద్దు.. ఆదిలాబాద్ పత్తి ముద్దు

- సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రవి కుమార్
- బస్టాండ్ ఎదుట ఆందోళన
- పత్తి ప్రతులను దహనం చేసే యత్నం
- అడ్డుకున్న పోలీసులు స్వల్ప ఉద్రిక్తత




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆసియాలోనే ఆదిలాబాద్ పత్తికి మంచి డిమాండ్ ఉందని, కానీ అమెరికా పత్తికి అనుమతి ఇచ్చేలా సుంకాన్ని ఎత్తివేయడం సరైన నిర్ణయం కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. అమెరికా పత్తి దేశ రైతన్నలకు ఉరి అన్నారు. శనివారం బస్టాండ్ ఎదుట అమెరికా పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. అమెరికా పత్తి ప్రతులను దహనం చేసే యత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరుగగా కాస్త ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. విదేశీ వస్తువులపై సుంకాన్ని తగ్గించడంతో దేశ వ్యాపారులకు ఇబ్బందులు వస్తాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. ఆసియాలో ఆదిలాబాద్ పత్తికు మంచి డిమాండ్ ఉందన్నారు. దీనికి అధనంగా అమెరికా ఉత్పత్తి అయిన పత్తిపై 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడంతో దేశ వ్యాపారులు ఆ పత్తికి మొగ్గుచూపుతారన్నారు. దాని కారణంగా రైతులు పండించిన పత్తికి డిమాండ్ తగ్గి నష్టపోయే ప్రమాదాలున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**కేంద్రం నిర్ణయం ఉపసంహరించుకోవాలి..**

అమెరికా నుండి జీరో టారీఫ్‌తో పత్తి దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవలిని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అన్నారు. రైతులు భవిష్యత్తులో పత్తిని గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక అప్పుల పాలై పత్తి పంటను పండించడమే మానేస్తారని అన్నారు. ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పంటనే ప్రధాన ఆధారం రైతులు దివాలా తీస్తే అనువారియంగా దీని ప్రభావం అన్ని రంగాల మీద పడుతుందని అన్నారు. తద్వారా జిల్లా ఆర్థికంగా దివాలా తీస్తుం




దని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ విధానాన్ని ప్రజలందరూ, రైతులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అందు కోసం సీపీఐ(ఎం) నిర్వహించే పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న ఆర్. మంజుల, ఆర్.సురేందర్, నెల్ల స్వామి ఆత్రం కిష్టన్న, నాయకులు కే.ఆశన్న, బొజ్జ గంగారం, పోచక్క పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పింఛన్ పెంచడు.. ప్రతిపక్ష నేత కేసీఆర్ అడగడు



**తాండూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసరా పెన్షన్ పెంచడు, కొత్త పెన్షన్లు మంజూరు చేయడని మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కేసీఆర్ అడగడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆసరా పింఛన్ పెంపు, కొత్త పింఛన్ల మంజూరు పై శనివారం బెల్లంపల్లి నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆసరా పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పై మండిపడ్డారు. గతంలో ఎమ్మార్పీఎస్ పోరాటాలు, ఉద్యమాలతోనే గత పాలకులు ఆసరా పెన్షన్‌ను పెంచారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసరా పెన్షన్ పెంపుపై ఇచ్చిన హామీని అమలు చేస్తున్నాడని కొనియాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో వచ్చిన నాటి నుండి ఆసరా పింఛన్ పెంచకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి పాత పెన్షన్లను పెంచడం, కొత్త పెన్షన్లను మంజూరు చేయడం చేతకాకపోతే సీఎం పదవికి రాజీనామా చేసి దిగిపోవాలని హితవు పలికారు. ఈనెల 8న కలెక్టరేట్ల ముట్టడి, 12న తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు, 20న హైదరాబాద్ – విజయవాడ ప్రధాన రహదారి ముట్టడిస్తామన్నారు. 21 నుంచి 26 వరకు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టాలని, 27న అన్ని రహదారులు ముట్టడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, ఐలయ్య, కృష్ణ, గణేష్, తరంగి, శివ, అరుణ్, అబ్బు, శ్రీనివాస్, రవి, సతీష్ పాల్గొన్నారు.



## కాసిపేట తహసీల్దార్‌గా సునీల్ బాధ్యతల స్వీకరణ

**కాసిపేట, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట తహసీల్దార్‌గా సునీల్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన సునీల్ కుమార్‌ను కాసిపేట తహసీల్దార్‌గా బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన భోజన్న నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు నూతన తహసీల్దార్‌ను సిబ్బంది, స్థానిక నాయకులు గోలేటి స్వామి, దేవేందర్, అక్కెపల్లి రాజేష్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అంజయ్య, ఆర్ఐ. కమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోవృద్ధుల సంరక్షణకు ఆన్‌లైన్ పోర్టల్

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్‌ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ గురించి ప్రచారం చేయాలన్నారు. సీనియర్ సిటిజెన్లు పోర్టల్ వేదికను వినియోగించుకోవాలన్నారు.



# బీజేపీ నాయకుల సంబరాలు హాస్యాస్పదం



**బోథ్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్లరాజు యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకుల సంబరాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని బీజేపీ నాయకులు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని, జీఎస్టీని పెట్టి ప్రజలపై భారం మోపిందే బీజేపీ అని, వాళ్లే పెట్టి వాళ్లే తగ్గించి ప్రజలను మోసం చేస్తూ ఏదో ఘనకార్యం చేసినట్టుగా వ్యవహరించడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు. నిజంగా బీజేపీకి ప్రజల పై ప్రేమ ఉంటే జీఎస్టీ మొత్తాన్నే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో బోథ్ నియోజకవర్గం అత్యంత వెనుకబడిపోయిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతమైన బోథ్ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తే, బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ప్రభుత్వం మీద నిందలు వేయడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు మానుకొని, ప్రాంత అభివృద్ధికి సహకరించాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ షేక్ అబుద్, సీనియర్ నాయకులు మేరుగు దాస్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇంద్రవెల్లి మండలానికి చెందిన ఫౌజియ బాను అనే లబ్ధిదారు కుటుంబానికి రూ. 2.50 లక్షల లోన్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపులపై దాడులు చేస్తే సహించేది లేదు


## రాష్ట్ర మున్నూరు కాపు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లం లింగమూర్తి పటేల్

**చెన్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మున్నూరు కాపులపై దాడులు జరిగితే సహించేది లేదని రాష్ట్ర మున్నూరు కాపు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లం లింగమూర్తి పటేల్ హెచ్చరించారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు పటేల్ పిలుపు మేరకు పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూరులో 3వ తేదీన రైతుల పక్షాన యూరియా కోసం జరిగిన ధర్నాలో మాజీ కౌన్సిలర్ దోమకొండ అనిల్ పటేల్‌పై సీఐ దాడి చేశాడని, ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన దోమకొండ అనిల్‌ను పరామర్శించారు. అదే సందర్భంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల పై ఇలాంటి దాడులు గతంలో కూడా జరిగాయన్నారు. ఇకముందు మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు ఏకతాటిపైకి వచ్చి భారీ నిరసన కార్యక్రమాలు చేపడతమన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని, కానీ ప్రజల పై దాడులకు పాల్పడరాదని సూచించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మున్నూరు కాపు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**సీఐపై చర్యలు తీసుకోవాలి.. బండి సంజయ్**
రాష్ట్ర మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ దాడి చేసిన సీఐ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో ఏసీబీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మానిశెట్టి శ్రీనివాస్, జైపూర్ అధ్యక్షుడు సిద్ధం సత్యనారాయణ, మున్నూరు కాపు నాయకులు పెద్దపెల్లి మహాదేవ్, గాదె రాజు, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కైలాస్ జిల్లాకు గర్వకారణం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదివాసి ముద్దు బిడ్డ తొడసం కైలాస్ టీచర్ వృత్తి చేస్తూ తనలోని కలను మెరుగుపెడుతూ మహాభారతాన్ని గోండి భాషలో రచించిన రాష్ట్రపతి అభినందనలతో పాటు భారత ప్రధాని సైతం మంకీ బాత్ కార్యక్రమంలో తుడసం కైలాష్ గొప్పతనాన్ని వివరించడం జిల్లాకే గర్వించదగ్గ విషయమని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. వాఘాపూర్ గ్రామ నివాసి తొడసం కైలాస్ తను స్వహస్తాలతో మహాభారతాన్ని గోండి భాషలో రూపొందించడం, కాకుండా 360 పాటలను ఆదివాసి సంస్కృతిక భాషలో లికించి ప్రశంసలు పొంది జిల్లాకు గర్వకారంగా నిలిచారన్నారు. శనివారం తొడసాం కైలాస్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలిసిన మాజీ మంత్రి వారిని అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించి, తనకున్న కళ పోషణను అడిగి తెలుసుకుని వారు చేసిన కృషిని పూర్తి సహకారం ఉంటుందన్నారు. కళాకారులకు పేదరికం అడ్డు రాదని ధైర్యంగా కలను ప్రదర్శించినప్పుడే తన పేరు సార్థకతమవుతోందని, ఉన్నత లక్ష్యాన్ని చేరుకోగలుగుతుందన్నారు.



# భోసిలో వినాయక లడ్డు రూ. 1.11 లక్షలకు వేలం

**ముథోల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
భోసిలో శ్రీవరసిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్వామివారి లడ్డును గోరెకల్ గ్రామానికి చెందిన గంగామణి, శ్రీకాంత్ రెడ్డి దంపతులు రికార్డు స్థాయిలో రూ.1,11,000/కు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. ఈ వేలంపాట పాలజ్, మటేగాంవ్ గణపతుల లడ్డు వేలం కంటే ఎక్కువ పలకడం విశేషం. కండు వానుఎంగులు రూ.5,100/కు, శాలువాను సచిన్ సొంతం చేసుకున్నారు. మహేశ్వరీ సతీష్, గంగోత్రి-సాయికుమార్ వేలంపాటలో పాల్గొని వస్తువులను సొంతం చేసుకున్నారు.



# రక్తం ఇచ్చి ప్రాణాలను కాపాడండి

## పీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఉట్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
అత్యవసర సమయాల్లో దాతలు రక్తంను అందించి ప్రాణాలను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ సూచించారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శ్రీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ రాథోడ్ గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదన్నారు. అత్యవసర సమయంలో రక్తంను దానం చేయడంలో వారికి పునర్జమ్మ ప్రసాదించిన వారిమి అవుతామన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలు రక్తహీనతతో భాదపడుతున్నరని, దానం చేసిన రక్తం ఈ విధంగా అవసరం ఉంటుందని గుర్తుచేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ జాదవ్ వసంత్ రావు మాట్లాడుతూ సేవచేయడానికే ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని, ముందు ముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సేవా ఫౌండేషన్ చైర్మన్ జాదవ్ వసంత్ రావు, మాజీ జిల్లా చైర్మన్ జనార్ధన్ రాథోడ్, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపఅధ్యక్షులు నేతావత్ రాందాస్, డాక్టర్ కపిల్ కుమార్, డాక్టర్ మహేందర్, శ్రీ సేవా ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.





# రైతులకు సరిపడా యూరియా అందించాలి

**కడెం, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని రైతులకు యూరియా అందించాలని సదర్ మాట్ కాలువ సాధన సమితి అధ్యక్షుడు, రైతునేత రాజేందర్ హపావత్ డిమాండ్ చేశారు. శనివారం యూరియా కోసం రైతులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డు పై బైఠాయించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ ప్రకటించినా యూరియా కొరత ఎందుకు ఏర్పడుతుందని ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన తహశీల్దార్ ప్రభాకర్, ఏఓ దినేష్, ఎస్ఐ సాయికిరణ్ లు సముదాయించగా, యూరియా ఇచ్చే వరకు పోరు ఆగదని చెప్పడంతో సాయంత్రం 6 గంటల వరకు ఖచ్చితంగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో నిరసన విరమించారు. రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలుగ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు.

# పోక్సో చట్టంపై అవగాహన

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్స్, ఆర్ఆర్బీ ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పోక్స్ చట్టంపై, సఖి కేంద్రానికి సంబంధించిన అంశాలను మహిళ సంక్షేమ అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివరించారు. పోక్సో చట్టం అంటే “పిల్లల లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టంమని పేర్కొన్నారు. 2012”. ఈ చట్టం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి రూపొందించబడిందన్నారు. ఈ చట్టం పిల్లలపై లైంగిక దాడి, వేధింపులు, అశ్లీల చిత్రాలు, లైంగిక నేరాలను నిరోధిస్తుంది ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలను విదిస్తుందని వివరించారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు అసలైన చికిత్స

**నెన్నెల, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
క్షయవ్యాధిని సత్వరమే నిర్ధారణ చేసుకుంటే అదే నివారణకు మార్గం అవుతుందని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మైలారం ఆరోగ్య ఆయుష్మాన్ కేంద్రంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని వెల్లడించారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల రూ.1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి క్షయ తొందరగా వ్యాపిస్తుందని అన్నారు. పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమమని సూచించారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. టీబీ సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, సూపర్‌వైజర్ సుశీల, హెల్త్‌అసిస్టెంట్ రాజ్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీలు శ్రావణి, కావ్య, సంధ్య, ఆర్బీఎస్‌కే సిబ్బంది ఫార్మాసీ రుక్మిణి, ఏఎన్ఎంలు స్వప్న, గంగా, చంద్రకళ, ఆశలు శైలజ, కిరణ్ కుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## బాధ్యతలు చేపట్టిన
# డివైసీఎంవో పాండురంగాచారి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ డివైసీఎంవోగా పాండురంగాచారి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డివైసీఎంవో మధుకర్ రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి బదిలీ అయ్యారు. అక్కడ పని చేసిన పాండురంగాచారి బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రికి వచ్చారు. ఆసుపత్రి డివైసీఎంఓగా బాధ్యతలు చేపట్టిన పాండురంగాచారిని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సెంట్రల్ కమిటీ సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, రెండు బ్రాంచ్‌ల ఇంచార్జి సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి, దాగం మల్లేష్, మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు.


## మందకృష్ణను సన్మానించిన
# బీజేపీ నాయకులు



బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
పద్మశ్రీ అవార్డ్ గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణను శనివారం తాండూర్‌లో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న మహా ధర్నా సన్నాహక సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను బిజెపి నాయకులు సత్కరించారు. అనంతరం మంద కృష్ణ బెల్లంపల్లి చేరుకొని కన్నాలలోని టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ స్వామి నివాసంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమై జైపూర్‌లో నిర్వహించే సన్నాహక సమావేశానికి బయలుదేరి వెళ్లారు.

## బెజ్జూర్‌లో ఎంపీటీసీల
# ముసాయిదా జాబితా ప్రదర్శన

బెజ్జూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీవో గౌరీ శంకర్ ఎంపీటీసీల ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం ఎంపీటీసీల ముసాయిదా, ఫొటో ఓటర్ల జాబితా ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించారు. ఓటర్ల జాబితా పరిశీలించుకుని ఏవైనా గ్రామపంచాయతీల వార్డులు తప్పున్నచో అభ్యంతరాలు ఆదివారం నుంచి 8 వరకు దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈనెల 8న రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలు ఉంటే తొమ్మిదిన ఫిర్యాదు చేయాలన్నారు. 10న ఎంపీటీసీల ఎన్నికల తొలి జాబితా ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సోయల్ హైమత్, వసంత్, సురేష్ పాల్గొన్నారు.




## విద్యార్థులను తీర్చిదిద్దడంలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం



నార్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్, మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాన్కాపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో ఉత్తమ అవార్డు ఉపాధ్యాయులు మెస్రం ధన్ను, చౌహాన్ సుభాష్‌ను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉత్తమ అవార్డు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గోవింద్, పంచాయతీ కార్యదర్శి లవ్‌కుమార్, ఉపాధ్యాయులు జ్యోతి, రోజా, శోభ, మానిక్ రావు, ఎస్ఈఆర్పీ జాదవ్ విజయ్ సింగ్, పెద్దలు గణేష్, యాదవ్ రావ్, యువకులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండిపై గణనాథుడి ఊరేగింపు
# చందా నదిలో నిమజ్జనం

ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
గణనాథుడి ఊరేగింపు అంటే.. భారీ వాహనం.. డీజే శబ్దాలు.. ఇది ఇప్పటి ట్రెండ్. కానీ ఒకప్పుడు మాత్రం.. ఎడ్ల బండ్లపై గణనాథులను ఊరేగించేవారు. ఊరంతా డప్పు దరువుల మోత మోగేది. సంప్రదాయబద్ధంగా కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తూ.. గణనాథులను ఊరేగించి.. అనంతరం చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే నయా ట్రెండ్‌కు విరుద్ధంగా అంటే.. భారీ వాహనాలు, డీజే శబ్దాలకు వ్యతిరేకంగా.. ఎడ్ల బండిపై సంప్రదాయబద్ధంగా గణనాథుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలో గణనాథుడు 11 రోజుల పాటు పూజలందుకున్నాడు. ఇవాళ సాయంత్రం ఆ లంబోదరుడిని నిమజ్జనం చేశారు. అయితే ఎడ్ల బండితో పాటు ఎడ్లను సుందరంగా అలంకరించారు. ఇక ఎడ్ల బండిపై గణనాథుడిని ఉంచి ఊరేగింపు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా.. చందా నది వరకు ఎడ్ల బండిపైనే విఘ్నేశ్వరుడిని తరలించారు. అనంతరం చందా నదిలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ గణేశ్ నిమజ్జనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు సురేందర్, నితీష్ కుమార్, రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



తాండూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ సంతోష్ కుమార్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా తాండూర్ వాసవి క్లబ్, వనిత సింధూర్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షులు మధుసూదన్, కార్యదర్శి మని కృష్ణ, కోశాధికారి రాచకొండ మహేష్, వాసవి వనిత సింధూర్ క్లబ్ అధ్యక్షురాలు కేశెట్టి సువర్ణ, కార్యదర్శి మాధురి, కోశాధికారి కల్పన, ప్రతినిధులు నరేష్, సంతోష్, స్వప్న, పుల్లూరి సంతోష్, శ్రీదేవి, శిరీష సాహితీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుగ్గరాజ రాజేశ్వర స్వామి
# ఆలయం మూసివేత



బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
ఆదివారం చంద్రగ్రహణం కారణంగా, బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే భక్తులకు తెరిచి ఉంటుందని ఆలయ సీఈఓ బాపిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసి, భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

# గణేష్ పూజలో నిర్మల్ డిపో మేనేజర్

నిర్మల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో ఏర్పాటుచేసిన శ్రీ శివశక్తి గణేష్ మండలి వద్ద డిపో మేనేజర్ పండరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి తనయుడి ఆశీస్సులతో నిర్మల్ డిపో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐ దేవపాల, ఎంఎఫ్ నవీన్ కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



దహెగాం, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు శనివారం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసరికుంట, మొట్లగూడ గ్రామపంచాయతీ భవనాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యాయని, త్వరలోనే వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కల్వాడ, ఒడ్డుగూడ, మధ్య డబుల్ రోడ్డు, పీపీ రావు కాలనీ నుంచి సుర్దాపూర్ మధ్య బీటీ రోడ్డు మంజూరు అయ్యాయని, త్వరలో ఆ పనులు కూడా మొదలు పెడతామన్నారు. పంటనష్టం జరిగిన రైతులు అధైర్యపడొద్దని అందరికీ పంట నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ షరీఫ్, ఎంపీవో రవికుమార్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, బీజేపీ నాయకులు ధనుంజయ్, దామోదర్, ప్రభాకర్‌గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్, శంకర్, సత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, సంజీవ్, సత్యం పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని కాంగ్రెస్ హామీలు

## వికలాంగులు,వృద్ధుల, వితంతువుల సమావేశంలో మంద కృష్ణ మాదిగ

మంచిర్యాల, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
తెలంగాణలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. నస్పూర్‌లోని సీసీసీలో శనివారం వికలాంగులు, వితంతువు లు, వృద్ధులు, ఒంటరి మహిళలు పెన్షన్‌దారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మే నిఫెస్టోలో వికలాంగులకు ఆరు వేలు, వృద్ధులకు, వితంతువులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదన్నారు. ప్రతి పక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్ ప్రతి పక్ష పాత్ర పోషించకుండా ఫాంహౌజ్‌కే పరిమితమ య్యారన్నారు. ఏపీలో అమలు చేసినట్లు తెలంగాణలో కూడా అమలు చేయాలన్నారు. 8వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహసీ ల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.



# ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

## పోరాటాల కోసం ఉద్యమకార్యాచరణ - తుడుం దెబ్బ నాయకుల డిమాండ్



ఉట్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
అక్రమంగా వలస వచ్చిన లంబాడ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబిత నుంచి తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక్ విజయ్, రాష్ట్ర కార్య నిర్వ హణ అధ్యక్షుడు గోడం గణేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పురా బాపురావ్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మత్తడిగూడ గ్రామంలో గోండ్వాణ పంచాయతీ రాయి సెంటర్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక్ విజయ్, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్య క్షుడు గోడం గణేశ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పురా బాపు రావ్, ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ మేడి మెస్రం దుర్గు, రగల్ జెండా అధ్యక్షుడు నాగోరావ్ పాల్గొన్నారు. ఆదివాసీ ఉద్యమ కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రల నుంచి అక్రమంగా వలసలు వచ్చిన లంబాడ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబిత నుండి తొలగించాలని ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్టీ జాబితలో వచ్చిన కూలాలపై కౌంటర్ దాఖలాలు చేయాలని ఆదేశాలు జారి చేసిన విషయం గుర్తు చేశారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, డిసెంబర్ 9న రాజ్ భవన్ ముందు ధర్నా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ఆదివాసీ సంఘాలు నాయకులు, పటేళ్లు, రాయి సెంటర్ మేడిలు, పెద్దలు, మేదావులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

జైపూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్దులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేయూత పెన్షన్ దారులకు రూ. 4 వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ 21 నెలలు అవుతున్న ఇప్పటి వరకు నెరవేర్చలేదని మందకృష్ణ విమర్శించారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెన్నూరు నియోజక వర్గం వీహెచ్పీఎస్ చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ అసెంబ్లీలో ఏనాడు పెన్షన్ల కోసం మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్ల ముట్టడి, రాస్తారోకోలు చేస్తామని, వెంటనే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

## దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య పీజీ, డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 10వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏలో అన్ని సబ్జెక్టులలో, ఎం.కామ్ చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## లక్కీ డ్రాలో అబ్దుల్లాపూర్ వాసికి దక్కిన లడ్డూ



ముథోల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్క గణేశుని సన్నిధిలో, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వంద రూపాయల టికెట్ కొనుగోలు చేసిన భక్తులలోంచి లక్కీ డ్రా ద్వారా అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన అంగడి లక్ష్మి మొక్క గణేశుని లడ్డు ప్రసాదాన్ని అందుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గెలుపొందిన లడ్డును వారి కుటుంబ సభ్యులకు అందజేసింది. లక్కీ డ్రాలో లడ్డు రావడం గణేశుని ఆశీస్సులుగా వారు భావిస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన డీజేలు సీజ్





**తలమడుగు మండలం, కోడద్ గ్రామంలో ఒకటి, సుంకుడి గ్రామంలో ఘటన**
**సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలి**
**డీజే యజమానులు, ఆపరేటర్లపై 2 కేసులు నమోదు**

తలమడుగు, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సును ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి గ్రామం నందు మహారాష్ట్ర నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి అదేవిధంగా లేజర్ లైట్లను ఏర్పాటు చేసినందుకుగాను డీజే ను మరియు వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా కోడద్ గ్రామం నందు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగినందుకుగాను డీజే యజమానులు మరియు ఆపరేటర్ల పై రెండు గ్రామాలలో రెండు కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ఎస్ఐ రాధిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నేడు అడెల్లి పోచమ్మ
# ఆలయం మూసివేత

సారంగాపూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ గుడి ఆదివారం చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుంది. ఆలయ అధికారి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనం లభిస్తుంది. మధ్యాహ్నం 1:00 గంటల నుండి సోమవారం ఉదయం 6:00 గంటల వరకు ఆలయం మూసివేయబడుతుంది. సోమవారం ఉదయం సంప్రోక్షణ అభిషేకం అనంతరం ఆలయం పునః ప్రారంభం అవుతుంది. భక్తులు సహకరించాలని కోరారు.

## బోర్గాంలో వినాయక నిమజ్జనం



ముథోల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
ముథోల్ మండలంలోని బోర్గాం గ్రామంలో వినాయక నిమజ్జనం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా, పర్యవేక్షణ కోసం వచ్చిన ముథోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ను గ్రామ మహిళలు, యువకులు ఘనంగా సన్మానించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా మహిళలు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు విఠల్, లక్ష్మణ్, భోజన్న, దేవన్నల ఆధ్వర్యంలో ఈ వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో
# కాంట్రాక్ట్ వైద్యుల నియామకం

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, జనరల్ డ్యూటీ డాక్టర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. 11న ఉదయం 10:30కు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ధ్రువపత్రాలతో నేరుగా హాజరు కావాలి. స్పెషలిస్ట్ డాక్టర్లకు రూ. 1లక్ష, జనరల్ డాక్టర్లకు రూ. 52,351 వేతనం చెల్లించనున్నారు.

# గుణాత్మక విద్యాబోధనకు కృషి చేయాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మెత విశ్వనాథ్ రావ్




జైనూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచే గుణాత్మక విద్యాబోధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మెత విశ్వనాథ్ రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలో నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని తహసీల్దార్ ఆడ బీర్షావు, ఎంఈఓ మధుకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు చిన్నారులకు సులువుగా అర్థమయ్యేలా తయారు చేసిన బోధన పద్ధతులపై ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీతకు వినూత్న రీతిలో బోధనకు కృషి చేస్తున్న తీరు తెన్నులను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ విశ్వనాథ్రావ్ మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే అక్షరాలు రాయడం చదవడం పై పట్టు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పిల్లలకు కనీస సామర్థ్యాలు అనర్గళంగా చదివేలా వారికి అర్థమయ్యేలా ఆట పాట లతోబోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడ బీర్షావు, ఎంఈఓ మధుకర్, అంబాజీ, రాజమణి పాల్గొన్నారు.



### టర్మినేటైన 43 మంది జెఎంఇటి

# ట్రైనీల జీవితాల్లో వెలుగులు

**పునర్నియామకానికి ఉత్తర్వులు జారీ**
**క్రమశిక్షణతో పనిచేస్తూ సద్వినియోగం చేసుకోవాలి**
**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నాయక్**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సిఅండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి)కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలి. మరో అవకాశం రావడం అదృష్టం.. కష్టపడి పనిచేయండి ఈ ఒప్పందం ప్రకారం 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి , హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జె ఎం ఇ టి), గ్రేడ్‌గా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సి అండ్ ఎండి ఎన్.బలరామ్ తెలిపారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.



### రైతులకు యూరియా

# అందేలా చూడండి

**కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**

**భీమిని, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రైతులకు తగినంత యూరి యా సరఫరా చేయాలని శనివారం కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమ నపల్లి మండలాల్లో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారని యూరియా కొరత తీర్చాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నా రు. విన్నపాన్ని స్పందించిన కలెక్టర్ ఈ నెల 8 వ తేది 2000 యూరి యా బస్తాలను పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి ఆదే శించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వేమనపల్లి మాజీ జడ్పీటీసీ సంతోష్, బెల్లంపల్లి మాజీ మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధ వరపు నర్సింగరావు, నెన్నెల మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, భీమిని, కన్నెపల్లి పార్టీ అధ్యక్షులు గాధం లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, సయ్యద్ సాబీర్ అలీ, బానేష్, శేఖర్, సతీష్ ఉన్నారు.

# నాణ్యమైన సరుకులు అందించాలి

**ఫుడ్ సెప్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షకురాలు భార్గవి**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందించడానికి కృషిచేయాలని ఫుడ్ సెప్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షకురాలు కంచాల భార్గవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో దుకాణదారులకు, హెూటల్ నిర్వహకులకు ఎంసీఈడీ(మహారాష్ట్ర సెంటర్ ఆఫ్ అంత్ర పెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్) ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులపై అవగాహన పెంచుకొని వ్యాపార దారులు వినియోగదారులకు వాటిని అందించేలా ప్రయత్నం చేయలన్నారు. వ్యాపార సముదాయలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని హెూటల్ నిర్వహకులు ఆహర పదార్థలలో ఫుడ్ కలర్స్ టెస్టింగ్ సాల్ట్ వినియోగించకూడదన్నారు. మంచినూనెను మూడుసార్ల కంటే ఎక్కువగా వేడి చేస్తే క్యాన్సర్ కారకమవుతుందన్నారు. ఆహర భద్రత ప్రమాణాల చట్టం 2006 తప్పని సరిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంసీఈడీ జిల్లా కో అర్డినేటర్ అచ్యుత్ కుమార్, రీజినల్ కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి సభ్యులు మహేష్, విజయ్ కుమార్, బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

**తాంసి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించే బాధ్యత మన అందరిపై ఉంటుందని, ఈ విషయాన్ని మర్చి పోవద్దని జిల్లా అదనపు ఉట్నూర్ వైద్యాధికారి డాక్టర్ మెస్రం మనోహర్ డాక్టర్ కు సిబ్బందికి సూచించారు. శనివారం రోజున భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్యాన్ని రోజు వారి సిబ్బంది హాజరు రోగులకు నమోదు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎక్కువ శాతంలో గిరిజన గ్రామాల కుటుంబాలు ఉన్నాయి. ఆ కుటుంబాలకు చెందిన ప్రజలు అనారోగ్య బారిన పడితే హాస్పిటల్లో చికిత్సలు చేసుకోవడానికి ముందుకు రారు అలాంటి గ్రామాలకు మన సిబ్బంది వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని అనారోగ్య బారిన పాడిన వారికి వైద్య సేవలు అందించి ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గర్భిణీ మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలకు అందిస్తూ ఆరోగ్య కేంద్రాల్లోని ప్రసవాలు జరిగేటట్లు ఆయా గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు చూసుకోవాలని అన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించాలి అన్నారు. వర్షాకాలం దృశ్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# సిఐ క్షమాణ చెప్పాలి

**మున్నూరు కాపు సంఘం యూత్ స్టేట్ ప్రెసిడెంట్**

**చెన్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు మద్దతు తెలుపున్న మున్నూరు కాపు యువకుడిపై సీఐ చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మున్నూరు కాపు సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. శనివారం చెన్నూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమయంలో ఆయన మాట్లాడారు. మూడవ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో యూరియా కోసం జరుగుతున్న ధర్నాకు మద్దతు ఇచ్చిన మాజీ కౌన్సిలర్ దోమకొండ అనిల్ పై చెన్నూర్ పట్టణ సిఐ దేవేందర్ రావు చేయి చేసుకోవడం హేయమైన చర్య అని అన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే మున్నూరు కాపు సంఘం తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి చెన్నూరు పట్టణ బంద్ తదితర కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గతంలో కూడా మున్నూరు కాపు బిడ్డల పైన పోలీసులు చేయి చేసుకున్నారని, ఇక ముందు అలాంటి సంఘటనలు జరగకుండా చెన్నూరు మున్నూరు కాపు బిడ్డలకు రాష్ట్ర సంఘం అండగా ఉంటుందని అన్నారు.

# గూడ్స్ రైలు అద్దాలు ధ్వంసం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్ లోని సింగరేణి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తులు గూడ్స్ రైల్ ఇంజన్‌పై దాడి చేశారు. ప్లాంట్ నుంచి బొగ్గు లోడ్ చేసుకుని వెళ్లేందుకు ట్రాక్‌పై ఆగి ఉన్న ఇంజన్ అద్దాలు, మీటర్ అద్దాలను ధ్వంసం చేశారు. సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్, మంచిర్యాల రైల్వే స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించినట్లు అధికారి బాలాజీ తెలిపారు.



# పత్తి దిగుబడిపై అన్నదాతల దిగాలు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆరుగాలం శ్రమించే రైతున్నకు ఏటేటా కష్టాలు తప్పడం లేదు. ప్రకృతి వైపరీత్యాలకు అన్నదాతలు విలవిలలాడుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో ఏటా ఏదో ఒక రూపంతో జిల్లా రైతాంగం అతలాకుతలమవుతోంది. ఏటేటా పంట సాగు ఖర్చులు పెరుగుతున్నప్పటికీ గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తుంది. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. ఈ ఏడాది వానా కాలం సీజన్ ప్రారంభంలో విత్తనాలు విత్తిన రైతన్నలు పంటల దిగుబడి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈసారైన పంటలు ఆశించిన స్థాయిలో పండు తాయని బావించిన రైతాంగానికి తీవ్ర నిరాశే ఎదురైంది. ఎకదాటిగా వర్షాలు కురుస్తునే ఉండడంతో వేసిన పంటలు ఎదుగుదల లేక రైతన్నలు దిగాలు చెందు తున్నారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు పదివేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 4,45,04 9 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఇందులో పత్తి 3,35,363 ఎకరాలు, వరి పంట 56, 861 ఎకరాలు, కంది పంట 30,430 సాగవుతుంది. మొక్క జొన్న, జొన్న, పెసర, మిను ములు, సోయబీన్, మిరప, వేరుశెనగ, ఆముదాలు, నువ్వులు 22,395 ఎకరాలలో పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో ప్రతి ఏటా రైతులు పత్తిపంట వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది ఆధిక వర్షాల కారణంగా పత్తిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిల్లాలో పెద్ద ఎత్తున పత్తి పంటను సాగు చేసిన రైతులను భారీ వర్షాలు తీవ్రంగా నష్టానికి గురి చేశాయి. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు పదివేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాలు వేశారు. కొన్ని మండలాలలో ఎకదాటిగా కురిసిన వర్షాలకు పంటలు నీట మునిగాయి. నది పరివాహక ప్రాంతాలలోని పంటచేలలో ఇసుక మేటలు వేశాయి. వర్షాలతో పంటచేలలో నీరు నిలువ ఉండడంతో మొక్కలు కుళ్లిపోయి పంట ఎదుగుదల నిలిచిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తిపంట సాగుచేస్తున్న రైతాంగానికి కలుపు తీయడానికి కూడా వీలు లేకుండా పోయింది. ఏపుగా పెరిగిన కలుపుతో పంట ఎదుగుదల తగ్గిందని రైతులు వాపోతున్నారు. పంటలు నష్టపోయిన వారికి పరిహారం రాలేదని రైతులు వాపోతున్నారు.



# చెరువుకు.. చేరని చేప.!

- చేపపిల్లల పంపిణీపై నీలినీడలు
- సీజన్ ప్రారంభమై మూడు నెలలు
- అదును దాటుతున్నా పట్టించుకోని అధికారులు
- నేటికీ పూర్తికాని చేప పిల్లల టెండర్ల ప్రక్రియ
- చేప పిల్లల సరఫరాకు ముందుకు రాని గుత్తేదార్లు
- గతేడాది కూడా అంతంతే.. ఈ యేడాది ఊసేలేదు..
- భారీ వర్షాలతో నీటితో కళకళలాడుతున్న వాగులు
- ఆందోళనలో మత్స్యకార కుటుంబాలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**వానకాలం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నది. మత్స్యకారుల ఉపాధి కల్పనలో భాగంగా ఉచితంగా అందించే చేప పిల్లల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. చేపలు పట్టడానికి వలలు, ఇతర సామగ్రి, మార్కెటింగ్ కోసం ఫోర్, టూ వీల్లర్స్‌ను అందజేసింది. చెరువులు, ప్రాజెక్టుల్లో చేపలు పెంచుతూ వారు ఉపాధి పొందారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉపాధి లేకుండా పోతున్నది. మత్స్యకారులు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోంది.. చెరువులు, కుంటల్లో పెంచి వాటి ద్వారాత మత్స్యకారులు ఉపాధి పొందాలనేది ప్రభుత్వ లక్ష్యం.. అయితే లక్ష్యం ఉన్నతంగానే ఉన్నా.. అమలులో ఏర్పడుతున్న జాప్యం మత్స్యకారుల పాలిట శాపంగా మారుతోంది. వర్షాకాలం సీజన్ దాదాపు ముగిసే సమయానికి ప్రభుత్వం ఉచిత చేపపిల్లలు అందిస్తుండటంతో అవి సరైన సైజు పెరగక మత్స్యకారులు నష్టపోతున్నారు. సకాలంలో అందిస్తే ఉపయోగకరంగా మత్స్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు. అసలే ఆలస్యం.. ఆపై చిన్న సైజు చేప పిల్లలు అందిస్తుండటంతో వాటిని తీసుకునేందుకు మత్స్యకారులు ఆసక్తి చూపడం లేదు. ఉచితం అనే ఒక్క కారణంగా బలవంతంగా తీసుకుని చెరువుల్లో విడుదల చేస్తున్నా మత్స్యకారులకు ఆశించిన లాభం దక్కడం లేదు.**

కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉపాధి లేకుండా పోతున్నది. మత్స్యకారులు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోంది.. చెరువులు, కుంటల్లో పెంచి వాటి ద్వారాత మత్స్య కారులు ఉపాధి పొందాలనేది ప్రభుత్వ లక్ష్యం.. అయితే లక్ష్యం ఉన్నతంగానే ఉన్నా.. అమలులో ఏర్పడుతున్న జాప్యం మత్స్యకారుల పాలిట శాపంగా మారుతోంది. వర్షాకాలం సీజన్ దాదాపు ముగిసే సమయానికి ప్రభుత్వం ఉచిత చేపపిల్లలు అందిస్తుండటంతో అవి సరైన సైజు పెరగక మత్స్యకారులు నష్టపోతున్నారు. సకాలంలో అందిస్తే ఉప యోగకరంగా మత్స్యకారులు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు.. గత ప్రభుత్వం కులవృత్తుల ప్రోత్సాహానికి చేయూతనందించి వారికి అండగా నిలిచింది. గొల్ల, కుర్మలకు 75 శాతం సబ్సిడీపై గొర్రెలు, మత్స్య కారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొర్రెల పంపిణీ నిలిచిపోగా, చేప పిల్లలు పంపిణీ ప్రశ్నార్థకంగా మారింది. ఏటా



వాన కాలంలో చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు చేరిన తర్వాత మత్స్య కారులకు చేప పిల్లలను పంపిణీ చేయాల్సి ఉండగా.. సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నిర్ణయం తీసుకోలేదు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు చేరిన తర్వాత చేప పిల్లలను వదిలితే పిల్లలు పెరిగి ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. జాప్యం కారణంగా నీరు వనరుల్లో నీరు ఎండిపోవడం కారణంగా పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. దీంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోయే ప్ర మాదం నెలకున్నది.

**గతేడాది అంతంత మాత్రమే..**

జిల్లాలో 95 మత్స్యకార సహకార సంఘాలు ఉండగా.. వీటిలో 4,500 మంది సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నీలి విప్లవం లో భాగంగా ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లల ఫలితంగా వీరికి ఉపాధి లభించింది. రెండేళ్ల కిందట బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో 224 చెరువుల్లో 1.23 కోట్ల చేప పిల్లలను వదిలింది. జిల్లాలోని సాత్నాల, మత్తడి ప్రాజెక్టులతో పాటు చెరువుల్లో వేసిన చేప పిల్లలు బాగా పెరిగాయి. సకాలంలో పిల్లలు పంపిణీ చేయడంతోపాటు మ త్స్యకారులు చేపలు పట్టడానికి వలలు, ఇతర సామగ్రి, మార్కెటింగ్ కోసం ఫోర్, టూ వీల్లర్ వాహనాలను పంపిణీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేప పిల్లల పంపిణీ నీరుగారుతోంది. గతేడాది జిల్లా వ్యాప్తంగా 120 చెరువుల్లో 44 లక్షల చేప పిల్లలను వదిలినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. వానకాలం సీజన్ అయిపోయిన తర్వాత పిల్లలను వదలడంతో నీటి వనరుల్లో నీరు ఎండిపోయి చేప పిల్లలు ఎదగకుండా పోయాయి. దీంతో మత్స్యకారుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపింది. గతేడాది చేప పిల్లల పంపిణీ జాప్యం కావడంతో మత్స్యకారులు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేశారు. గతేడాది ప్రభుత్వం సగం చెరువుల్లో మాత్రమే చేప పిల్లలను వదలగా.. ఈ ఏడాది ఎలాంటి ఆదేశాలు రాలేదని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేప పిల్లలను సకాలంలో పంపిణీ చేస్తేనే ఉపాధి లభిస్తుందని వారు అంటున్నారు.

**సగం పిల్లలు కూడా పంపిణీ చేయలేదు..**

తాంసి మండలంలోని వడ్డాడి మత్త డి ప్రాజెక్టులో ఐదు గ్రామా లకు చెందిన 250 మంది మత్స్యకారులం చేపలు పడు తూ ఉపాధి పొందుతాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4.84 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. దీంతో మా ఉపాధి ఎంతో మెరుగు పడింది. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం 2.40 లక్షల పిల్లలను మాత్రమే సరఫ రా చేసింది. చేపపిల్లల రవాణాలో నిర్లక్ష్యం ఫలితంగా 80 వేలు చనిపో యాయి. అక్టోబర్ 25న పంపిణీ చేయడం తో పిల్లల ఎదుగుదల సరిగా లేక ఉపాధి నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి నాణ్య మైన చేప పిల్లలను సకాలం లో పంపిణీ చేసి ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో టస్మా ఆధ్వర్యంలో శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు. కలెక్టర్ రాజర్షి షా, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరితో కలిసి ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆనంతరం పలువురు ప్రైవేట్ ఉపాధ్యాయులను సత్కరించి మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వ పథకాలకు అర్హులేనన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నిబం ధనల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని యాజ మాన్యాలకు సూచించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పవన్ రావు. కార్యదర్శి ఆదినాథ్, కోశాధికారి దేవేందర్ పటాస్కర్, అడ్వైజర్ పురుషోత్తం, కరస్పాండెంట్లు రమణ, స్వామి, హమీద్, రామకృష్ణ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను కలిసిన జీపీవోలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గ్రామ పాలనాధికారులుగా పోస్టింగ్ ఉత్తర్వులు అందుకున్న వారు కలెక్టర్ రాజర్షి షాను శనివారం కలెక్టరేట్లో కలిశారు. హైద రాబాద్లో నియామక పత్రాలు అందుకోని పలువురికి ఆయన అందజేశారు. ఇందులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్రా, కలెక్టరేట్ ఏవో వర్ణ, ఉద్యోగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాకు భారీ వర్ష సూచన

### కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు


**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వర్షాలతో తలెత్తే ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా కలెక్టరేట్లో రౌండ్ ది క్లాక్ సేవలందించేలా 18004251939 నంబర్లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. షిఫ్టుకు ముగ్గురు చొప్పున మూడు షిఫ్టుల పాటు సేవలందించేలా ఏఈఈ, ఎంపీహెచ్ఎ, చైన్మాన్, రికార్డు ఆసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించారు. మరో ముగ్గురిని రిజర్వులో ఉంచారు. ఆర్డీవో కార్యా లయ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీనివాసరె డ్డిని ఇన్చార్జిగా నియమించారు. జిల్లా ప్రజలు విషయం గమనించాలని సూచించారు.

## ప్రాదేశిక ఓటర్ల జాబితా విడుదల

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పరిషత్ ఎన్నికల కసరత్తు ఊపందుకుంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్లు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబి తాను జెడ్పీ అధికారులు శనివారం ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 875 కేంద్రాలను గుర్తిం చారు. వీటి పరిధిలో మొత్తం 4,49,981 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,19,652 మంది. మహిళలు 2,30,313 మంది, ఇతరులు మరో 16 మంది ఉన్నారు. ఈ వివరాలతో కూడిన జాబితాలను జిల్లా పరిషత్ కార్యాల యంతో పాటు ఆయా ఎంపీడీవో కార్యాల యాల నోటీసు బోర్డులపై ప్రదర్శించినట్లుగా జెడ్పీ సీఈవో జితేందర్రెడ్డి తెలిపారు. ఇందులో అభ్యంతరాలుంటే ఈ నెల 8లోగా సంబంధిత ఎంపీడీవోలను సంప్రదించి తెలియజేయ వచ్చని పేర్కొన్నారు. ఈ నెల 10న తుది జాబితా వెల్లడించనున్నట్లు తెలిపారు.




# సింహంతో మహేష్ వేట

తెలుగు సినీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం 'SSMB29'. మహేష్ బాబు-రాజమౌళి కాంబోలో ఇంటర్ నేషనల్ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. దీనికి సంబంధించిన చిన్న అప్డేట్ కూడా సోషల్ మీడియాలో ఇట్టే వైరల్ అవుతోంది. తాజాగా SSMB29 సెట్స్ నుంచి లీకైన ఓ వీడియో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇందులో మహేష్ ముందు సింహం ఉండగా.. ఆయన చేతిలో గొడ్డలి పట్టుకొని ఉన్నారు. యాక్షన్ అడ్వెంచర్ గా రూపొందుతున్న ఈ చిత్రంలో మహేష్ బాబు గ్లోబ్ ట్రాటర్ గా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటర్ అంటే "ప్రపంచమంతా ప్రయాణించే వ్యక్తి" అని అర్థం. ఇటీవలే మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా 'గ్లోబ్ ట్రాటర్' అనే హ్యాష్ ట్యాగ్ తో మహేష్ బాబు హాఫ్ లుక్ విడుదల చేశారు విడుదల చేశారు. ఇందులో మహేష్ మెడ భాగం మాత్రమే కనిపిస్తూ.. మెడలో నంది, త్రిశూలం లాకెట్ తో కూడిన రుద్రాక్ష ఉంది. ఇది చూస్తుంటే ఒక పురాతన అంశానికి ఆధునికతను జోడిస్తూ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ ప్రమాణాలతో కూడిన విజువల్ ఎఫెక్ట్స్, భారీ యాక్షన్ అడ్వెంచర్ సీన్స్ తో ఒక విజువల్ వండర్ గా 'SSMB29' ఉండబోతున్నట్లు సమాచారం. దీనికోసం దాదాపు రూ. 1500 కోట్లకు పైగా బడ్జెట్ చేస్తున్నారట మేకర్స్. దేశవిదేశాల్లోని అద్భుతమైన లొకేషన్స్ లో షూటింగ్ చేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఒడిశా ప్రాంతాల్లో మొదటి రెండు షెడ్యూల్స్ పూర్తవగా.. ఇటీవలే ఈస్ట్ ఆఫ్రికాలోని కెన్యాలో థర్డ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్నారు. అయితే 'SSMB29' కథ ఆఫ్రికన్ అడవుల్లో ఎక్కువగా సాగుతుందట. ఈ మేరకు ఆఫ్రికన్ అడవుల్లో సాగే సన్నివేశాలకు సంబంధించిన 95 శాతం షూటింగ్ కెన్యాలోని నైవాషా, సంబురు, అంబోసెలి వంటి అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించారు. భారీ యాక్షన్ అడ్వెంచర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహేష్ బాబు డూప్ లేకుండా స్టంట్స్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఆ మధ్య మహేష్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి సెట్స్ నుంచి లీకైన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. 'ఇండియానా జోనస్' వంటి ఇంటర్ నేషనల్ సినిమా రేంజ్ లో దీనిని తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నారట రాజమౌళి. సౌత్, నార్త్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో 'SSMB29' ని విడుదల చేస్తున్నారు. దీంతో అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అలాగే రాజమౌళి- సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబోలో వస్తున్న మొదటి చిత్రం కావడం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇందులో మహేష్ బాబు జోడీగా బాలీవుడ్ క్వీన్ ప్రియాంక చోప్రా ఫీమేల్ లీడ్ గా నటిస్తోంది. మలయాళ హీరో పృథ్వీ రాజ్ సుకుమారన్, మాధవన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# అల్లరి నరేష్‌తో నాగ చైతన్య...

'నాంది' సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన హీరో అల్లరి నరేష్ విభిన్నమైన కథాంశాలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. తాజాగా మరో కామెడీ ఎంటర్ టైనర్ తో సిద్ధమయ్యారు. నరేష్ 65 అనే వర్కింగ్ టైటిల్ తో ఆయన 65వ సినిమాను అనౌన్స్ చేశారు. హాస్య మూవీస్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా నేడు పూజ కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగిన ఈ కార్యక్రమానికి అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కామెడీ గేస్ కాస్మిక్' అనే ట్యాగ్ లైన్ తో దీనిని అనౌన్స్ చేశారు. అయితే ఈ చిత్రంలో ఇందులో కామెడీతో పాటు ఫాంటసీ అంశాలు కూడా ఉంటాయని చిత్రబృందం వెల్లడించింది. ముఖ్య అతిథిగా హాజరైన నాగచైతన్య ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టగా, ప్రముఖ డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. డైరెక్టర్ వి.ఐ. ఆనంద్ ఫస్ట్ షాట్ కి దర్శకత్వం వహించారు. వశిష్ఠ, రామ్ అబ్బరాజు, విజయ్ కనకమేడల వంటి దర్శకులు స్క్రిప్ట్‌ను అందజేశారు. అయితే ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, నరేష్ వీకే, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి స్టార్ కమెడియన్స్ కీలక పాత్రల్లో నటించడం ప్రేక్షకులలో మరింత ఆసక్తిని పెంచుతోంది. వీరి కామెడీ టైమింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం నరేష్ 'ఆల్కహాల్' సినిమాతో బిజీగా ఉండగా.. ఈ సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. ఇది అల్లరి నరేష్ కెరీర్ లో మరో మంచి కామెడీ ఎంటర్ టైనర్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# మేడం సార్.. మేడం అంతే..



సైమా అవార్డ్స్ 2025 ఉత్సవం దుబాయి వేదికగా అట్టహాసంగా జరిగింది. 2024లో సౌత్ ఇండస్ట్రీ నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, చిత్రాలకు గానూ సైమా అవార్డ్స్ అందించారు. ఈ మేరకు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం పరిశ్రమకు చెందిన నటీనటులు అవార్డు వేడుకలో సందడి చేశారు. తెలుగు నుంచి పుష్ప 2, కల్కి చిత్రాలకు అవార్డుల పంట పడింది. 'కల్కి' ఉత్తమ చిత్రంగా అవార్డు సొంతం చేసుకోగా, పుష్ప 2 సినిమాకు గానూ అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా, సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా, దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ మ్యూజిక్ అలాగే తెలుగు ఇండస్ట్రీ నుంచి మీనాక్షి చౌదరీ ఉత్తమ నటిగా అవార్డు అందుకోవడంతో పాటు సైమా వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. సైమా ఈవెంట్ కోసం ఈ బ్యూటీ ధరించిన డ్రెస్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. డిజైనర్ బాడీ కాన్ గౌన్ లో మీనాక్షి స్టన్నింగ్ లుక్స్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ఈ డ్రెస్సులో ఆమె ఎద అందాలు చూపిస్తూ చాలా గ్లామరస్ అవతార్ లో రెచ్చిపోయింది. ఆకర్షణీయమైన ఫ్యాషన్ సెన్స్, స్టైలింగ్ తో రెడ్ కార్పెట్ పై మెరిసింది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఇవి చూసిన నెటిజన్లు స్టన్నింగ్, హాట్ అంటూ ఆమె అందాలను పొగుడుతూ కామెంట్స్ పెడుతున్నారు. ఓ నెటిజన్ "మేడం సార్.. మేడం అంతే".. అంటూ ఫైర్ ఈమోజీస్ తో మీనాక్షి ఫొటోలకు రిప్లై పెట్టాడు.

తమన్నా గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. మిల్కీ బ్యూటీగా గత 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉన్నారామె. మధ్యలో అవకాశాల్లేక కెరీర్ కాస్త డల్ అయింది కానీ ఇప్పుడు తిరిగి పుంజుకుంది. అయితే అందరికీ గురువులున్నట్టే తనకి కూడా గురువు ఉన్నారని, తనకు యాక్టింగ్ నేర్పించిన గురువుతో కలిసి రీసెంట్ గా తాను స్క్రీన్ ను కూడా షేర్ చేసుకున్నానని తమన్నా తెలిపారు. యాక్టింగ్ లో తన మొదటి గురువు బాలీవుడ్ యాక్టర్ నీరజ్ కబీ అని రీసెంట్ గా తమన్నా చెప్పారు. తమన్నా, డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో రూపొందిన డూ యూ వాన్నా పార్టనర్ లో నీరజ్ తో కలిసి తమన్నా స్క్రీన్ ను షేర్ చేసుకున్నారు. తాను 13 ఏళ్ల ఏజ్ లో ఉన్నప్పుడే నీరజ్ వద్ద యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకున్నానని, తనకు యాక్టింగ్ నేర్పించినందుకు ఆయన ఫీజు కూడా తీసుకోలేదని తమన్నా చెప్పారు. నీరజ్ తనకు మాత్రమే కాకుండా మరో 13 మందికి కూడా యాక్టింగ్ లో ట్రైనింగ్ ఇచ్చారని, వారందరూ కూడా సినీ ఇండస్ట్రీలోనే ఉన్నారని తమన్నా చెప్పారు. అయితే తమన్నాకు ట్రైనింగ్ ఇవ్వడంపై నీరజ్ ఓ సందర్భంలో మాట్లాడుతూ అప్పట్లో వర్క్‌షాప్స్ నిర్వహించే టైమ్ లో తమన్నా తన వద్దకు ట్రైనింగ్ కోసం వచ్చిందని నీరజ్ కబీ అన్నారు. ట్రైనింగ్ టైమ్ నుంచే తమన్నా సీరియస్ గా వర్క్ చేసేదని, తన కష్టమే తనను ఈ పొజిషన్ కు తీసుకొచ్చిందని తమన్నాను నీరజ్ కబీ ప్రశంసించారు. ఇక తమన్నా నటించిన తాజా వెబ్ సిరీస్ విషయానికి వస్తే కొత్తగా బిజినెస్ స్టార్ట్ చేసిన ఇద్దరు ఫ్రెండ్స్ ఎలాంటి ఛాలెంజెస్ ఫేస్ చేశారనే పాయింట్ తో ఇది రూపొందింది. సెప్టెంబర్ 12 నుంచి ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

# ఫీజు లేకుండా అన్నీ నేర్పారు



- జజ్జన'కరి' 'జలా'రే!
- నేత్రపర్వంగా ఏకదంతుని యాత్ర
- నిర్మల్ జిల్లాలో వైభవంగా గణేష్ శోభాయాత్ర
- శోభాయాత్రకు ప్రజల నీరా'జనం'
- భక్తజన సంద్రమైన పుర వీధులు
- శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి
- అడుగడుగునా పోలీసుల నిఘా
- భారీ బందోబస్తు...

# గణనాయకా.. వీడ్కోలిక..




**ఏ రూపంలో కొలిచినా కోరిన వరాలిచ్చే కొండంత దేవుడు..**

**ఆది పూజలందుకునే లంబోదరుడు మనలను వీడి శనివారం జలప్రవేశం చేశాడు. ఆట పాటలను చూసి ప్రసన్నుడయ్యాడు.. భక్తులు సమర్పించిన కుడుములు, లడ్డూలు కడుపారా ఆస్వాదించాడు. వీడ్కోలు వేడుకలు సైతం అంబరాన్నంటాయి.. వీధులన్నీ భక్తజనంతో కిక్కిరిశాయి.. అట్టహాసంగా జరిగిన నవరాత్రులు ముగిశాయి.. 11 రోజులపాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఊరేగింపుల మధ్య వినాయకుడిని నిమజ్జనం చేశారు.. 'గణపతి బప్ప మోరియా... వచ్చే యేడాది మళ్లీరా' అంటూ ఆదిదేవుడిని సాగనంపారు. అధికారుల ఏర్పాట్లు, పోలీసుల బందోబస్తు మధ్య నిమజ్జనం సాగింది.**

**నిర్మల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథులు శనివారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. జిల్లాకేంద్రంలో శోభాయాత్రను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎస్పీ జానకీ షర్మిలతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు బుధవార్‌పేట్ కాలనీలోని నంబర్ 1, 2, వినాయకుల వద్ద వారు ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 508 మంది పోలీసులు శోభాయాత్ర విధుల్లో పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ ఉపేందర్‌రెడ్డి, ఇద్దరు ఏఎస్పీలు, 11మంది సీఐలు, 31 మంది ఎస్ఐలు, 106 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, 323 మంది కానిస్టేబుళ్లు, 31 మంది మహిళా పోలీసులు, హెూంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఆర్మ్‌డ్, సివిల్ ఫోర్స్, భద్రతా దళాలు నిఘా పటిష్టం చేశాయి. 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూంకు అనుసంధానం చేశారు. ప్రార్థన స్థలాలు, చర్చీలు, మందిరాల వద్ద పోలీసులు పహారా కాశారు. విద్యుత్, మున్సిపల్, వైద్య, అగ్ని మాపకశాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు.

**శోభాయాత్ర ప్రారంభించిన ఏలేటి...**

తొమ్మిది రోజులుగా కొనసా గుతున్న వినాయక చవితి వేడుకలు పూర్తయ్యాయి. నిమజ్జన శోభాయాత్ర వేడుకలను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. పట్టణం లోని బుధవార్ పేట్, గాంధీనగర్ లో 1,2,3, 4 వ నంబర్ల వినాయక నిమజ్జన శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలన్నారు. ఐక్యతా భావాన్ని పెంపొందించే ఈ వేడుకల్లో శాంతియుతంగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్‌లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు...**

నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. శోభాయాత్ర మార్గమంతా శానిటేషన్ పనులు నిర్వహించి, గుంతలు పడిన రోడ్లను మరమ్మత్తు చేశారు. ప్రధాన కూడళ్లలో మొబైల్ టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించగా, మహిళలు, పిల్లలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. బారికేడ్లు, మెరుగైన లైటింగ్, జనరే టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. బంగల్ పేట్ చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 5వ రోజు నుంచే క్రేన్లను వినియోగంలోకి తెచ్చి, 7వ రోజు, 9వ రోజు, 11వ రోజు జరిగే నిమజ్జన కార్యక్రమాలకు సక్రమంగా వినియోగిస్తున్నారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం సాఫీగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలను మోహరించారు. మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు పనులు క్రమం తప్పకుండా కొనసాగించబడు తున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్ లు చేస్తూ, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచారు. అధికారులు మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.


















# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



## హైకోర్టు న్యాయమూర్తి కె.సుజన

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

న్యాయవాదుల సమస్యల పరి ష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె. సుజన అన్నారు. జిల్లా కోర్టుకు శనివారం విచ్చేసిన ఆమెను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో అమాయాక ప్రజలు ఎక్కువగా ఉంటారని వారికి సత్వర న్యాయం అందించేలా న్యాయవాదు లు పూర్తి సహకారం అందించాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర రావు, న్యాయమూర్తులు డాక్టర్ శివరాం ప్రసాద్, కుమార్ వివేక్, లక్ష్మికుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్, ప్రధాన కార్యదర్శి శర్మ, న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జైనథ్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి సృజన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వారి వెంట జిల్లా జడ్జి ప్రభాకరరావు, ఆలయ కమిటీ చైర్మన్ రూకేశ్ రెడ్డి, తహసీల్దార్ నారాయణ, తదితరులున్నారు.




### ప్రభుత్వ వసతి గృహాల్లో

## దోమల మందు పిచికారీ

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సీజ నల్ వ్యాధులు, దోమలు ప్రభలకుండా జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత ఆదేశాల మేర కు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అల్ఫాసైఫర్ మైత్రిన్ అనే దోమల మందును పిచికారీ చేసినట్లు తెలిపారు. మొదటి రౌండ్ వేసిన 45 రోజుల తర్వాత తిరిగి రెండవ రౌండ్‌లో దోమల మందును పిచికారీ చేసినట్లు తెలిపారు.

### సీజనల్ వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని అప్పత్రిని ఆయన తనిఖీ చేశారు. గ్రామాల్లో వ్యాప్తి చెందే సీజ నల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆస్పత్రిలో సిబ్బంది అందు బాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం గంభీరావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సం దర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ భోజన వివ రాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏఐ విధానంలో విద్యాబోధన చేపట్టి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు.

## కల్వర్ట్‌ను ఢీకొన్న బైక్

## ఇద్దరు మహారాష్ట్రవాసులు మృతి

**కోటపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామం సమీపంలో కల్వర్ట్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మరణించారు. మృతులను మహారాష్ట్రవాసులుగా గుర్తించారు పోలీసులు. సెప్టెంబర్ 4వ తేదీ గురువారం జాతీయ రహదారి నెంబర్ 63 పైన ఉన్న కల్వర్ట్‌ను వారి బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరు ప్రాణాలు విడిచారు. అయితే.. శనివారం రాత్రి పోలీసులు వాళ్ల మృతదేహాలను కనుగొన్నారు. మహారాష్ట్రలోని సిరోంచా తాలూకా తుమ్మునూరు గ్రామానికి చెందిన సిద్దు రాములు బగురు సింగ్ (22), నాగేశ్ రాజన్న మెహత్రి, (25) ఈనెల 3న బైక్ మీద మంచిర్యాలకు వెళ్లారు. అదేరోజు సాయంత్రం చెన్నూర్ నుంచి సిరోంచా వైపు మీద వెళ్తుండగా వారి బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న వంతెనను ఢీకొన్నది. దాంతో.. ఇద్దరూ వంతెన కింద పడిపోయారు. తీవ్రంగా రక్తస్రావం, గాయాలు కావడంతో ఇద్దరూ అక్కడే మృతి చెందినట్టు కోటపల్లి కోటపల్లి ఎస్సై రాజేందర్ వెల్లడించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## సోమగూడెంలో రైళ్లు ఢీ కొని ఇద్దరు మృతి

**కాసిపేట, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా సోమగూడెం, బెల్లంపల్లి మధ్యలో రైళ్లు ఢీకొని ఇద్దరు మృతి చెందారు. శనివారం జరిగిన వేర్వేరు ఘటనల్లో చెందినట్లు ఇద్దరు మరణించారని రైల్వే ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సురేష్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సురేష్ కథనం మేరకు సోమగూడెం, బెల్లంపల్లి మధ్యలోని చర్చి సమీపంలోని శనివారం ఉదయం 8 గంటల సమయంలో ఆప్ లైన్ పట్టాలు దాటుతుండగా రామగిరి రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. మధ్యహ్నం 12 గంటలకు పాత బెల్లంపల్లి ఆండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో మంచిర్యాల నుంచి బల్లార్షా వైపు వెళ్తున్న రైలు తగిలి గుర్తు తెలియని వృద్ధుడు మరణించాడు. ట్రాక్‌పై మృతదేహాలను గమనించిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ రెండు మృత దేహాలను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించాం. చనిపోయిన వాళ్లలో ఒకరు పెద్దనపల్లి గ్రామ పంచాయతీ సోమగూడెం పాతబస్తీకి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు రాజ్ మహ్మద్ (82)గా కుటుంబ సభ్యులు గుర్తించారు. అండర్ బ్రిడ్జి సమీపంలో మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అతని గురించిన ఎటువంటి ఆధారాలు లేవని, ఆరెంజ్ బ్లాక్ కలర్ ఫుల్ టీషర్టు, బ్లాక్ జీన్ ప్యాంటు ధరించి ఉన్నట్లు, తెల్లటి గడ్డం ఉన్నట్లు వెల్లడించారు. వృద్ధుడి గురించి సమాచారం తెలిసినట్లయితే 8712658601, వాట్సాప్ నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

### ఇచ్చోడ తహసీల్దార్, ఆర్ఐ

## సస్పెన్షన్

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**ఇచ్చోడ, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ తహసీల్దార్ సత్యనారాయణరావు, ఆర్ఐ హుస్సేన్‌ను సస్పెండ్ చేస్తూ ఈనెల 3న కలెక్టర్ రాజర్షిషా ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని అడేగామ(బి) మాజీ సర్పంచ్ కథం వనిత, ఆమె భర్త కథం సుభాష్ ఓటరు పోలింగ్ బూత్‌ను వారి ప్రమేయం లేకుండా అడేగామ (బి) 140 నుంచి మండల కేంద్రంలోని 17వ బూతు వారి ప్రమేయం లేకుండా మార్చిన ఘటనలో ఇద్దరినీ సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాలతో పోలింగ్ బూత్ మార్పు చేసిన విషయం తెలుసుకున్న కథం సుభాష్ కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో స్థానిక తహసీల్దార్ సత్యనారాయణరావు ఆగస్టు 25న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు పోలింగ్ బూత్ మార్పులో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులతో పాటుగా ఇచ్చోడ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ హుస్సేన్‌ణు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందులో తహసీల్దార్ ప్రమేయం కూడా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఎఫ్ఐఆర్ ఏ-6గా సత్యనారాయణరావు పేరును నమోదు చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే గతనెల 28 నుంచి విధులకు గైర్హాజర్ అవుతున్నారు. 30న ఆదిలాబాద్ ఆర్డీవో ఇచ్చోడ తహసీల్దార్ కార్యాలయంలో రహస్యంగా విచారణ చేపట్టి, నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఈ కేసులో ఏ6గా ఉన్న తహసీల్దార్‌ను పోలీసులు ఇంకా అరెస్టు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### యూట్యూబర్ బాలాజీ

## దిష్టిబొమ్మ దహనం

**ముథోల్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బాసర అమ్మవారి ఆలయ క్షేత్రంపై సాంఘిక మాధ్యమాలలో అవాస్తవ ఆరోపణలు వీడియోలు ప్లే చేసి బాసర ప్రతిష్టకు భంగం కలిగించినటువంటి ఒక యూట్యూబ్ (సిగ్నేచర్ స్టూడియోస్) రిపోర్టర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. గత కొన్ని రోజులుగా బాసర ఆలయంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్‌లో ఇష్టారీతిన వీడియోలు పెట్టాడు యూట్యూబర్ బాలాజీ గౌడ్, బాసరను అబాసు పాలు చేస్తున్నదని గ్రామ యువకులు ఆగ్రహానికిలోనై బాలాజీ గౌడ్ అనే వ్యక్తి దిష్టిబొమ్మను బుధవారం గ్రామస్తులు బాసర ప్రధాన కూడలి వద్ద దహనం చేశారు. సందర్భంగా బాసర యువకులు మాట్లాడుతూ బాసర అమ్మవారి పై దృశ్యేళపన చేస్తూ అవాస్తవాలను చూపిస్తూ సంబంధం లేని విషయాలను అమ్మవారికి అంటగడుతూ పబ్బం గడుపుకునే బాలాజీ గౌడ్ ఖబడ్దార్ అంటూ సిగ్నేచర్ స్టూడియోస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. మరో సారి దేశంలోనే ప్రసిద్ధిగాంచిన బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం మీద అవాస్తవ ఆరోపణలు వీడియోలు పెడితే తగిన బుద్ధిచెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## యువకుడి బలవన్మరణం

**మందమర్రి, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో నివసిస్తున్న గంధం వేణు (32) అనే యువ కుడు అనారోగ్య సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధప డుతున్నాడు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మర ణించడంతో, అప్పటి నుండి అతని బాగోగులను అతని అన్నలు మరియు అక్క చూసుకుంటున్నా రు. నిన్న రాత్రి, మృతుడు తన సోదరుడు గంధం రమేష్‌తో కలిసి భోజనం చేసిన అనంతరం, నిద్రపోతానని చెప్పి తన గదిలోకి వెళ్ళాడు. ఈ రోజు ఉదయం ఎంతసేప టికీ వేణు బయటకు రాకపోవడంతో, అతని సోదరుడు రమేష్ గదిలోకి వెళ్లి చూడగా, ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. మృతుడికి ఒక అక్క, ఇద్దరు అన్నలున్నారు. అతనికి ఇంకా వివాహం కాలేదు. ఈ సంఘటనపై మృతుని అన్న గంధం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ప్రాణం తీసిన అతివేగం

### బైక్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం

**జన్నారం, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

అతివేగం ఆ యువకుడి ప్రాణాలను బలిగొంది. అతివేగంగా వచ్చిన బైక్ అదుపుతప్పి కాలువలో పడిపోయి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల మేరకు జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామానికి చెందిన పూడూరి నరేశ్, (20), శుక్రవారం రాత్రి వరుసకు సోదరుడైన పూడూరి విష్ణువర్ధన్ తో కలిసి జన్నారం మండలంలోని బాదంపల్లిలో ఉంటున్న తన అక్క ఇంటికి బైక్‌పై బయలుదేరారు. ధర్మారం, బాదంపల్లి గ్రామాల మధ్యలో బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. ఘటనలో నరేశ్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనుక కూర్చున్న విష్ణువర్ధను తీవ్రగాయాలు కావడంతో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# నిమజ్జనోత్సవం.. శోభాయమానం



■ ఆదిలాబాద్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనం ■ వాడవాడల శోభాయాత్రలు ■ ఆదిదేవుడికి మంగళహారతులతోమహిళల స్వాగతం
■ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన యంత్రాంగం ■ సమన్వయంగా తంతు పూర్తి చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు
■ గణేష్ నిమజ్జనం శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉత్సవ సమితి సభ్యులు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి ప్రారంభమైన గణేశ్ నిమజ్జనం ఆదివారం ఉదయం వరకు కొనసాగింది. గణపతి విగ్రహాలను బాజా భజంత్రీల మధ్య అశోక్ రోడ్డు, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్‌ల మీదుగా పెన్‌గంగా వైపు తరలించారు. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్రేన్‌ల సహాయంతో డొలార వద్ద పెన్‌గంగలో నిమజ్జనం చేశారు. తహసీల్, మున్సిపల్, వైద్యారోగ్యశాఖల అధికారులు, సిబ్బంది గణపతి నిమజ్జనం విధులను నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించిన సర్వజన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యనగరం తర్వాత ఆదిలాబాద్‌కు వినాయక నిమజ్జన శోభాయాత్రలో ప్రత్యేక స్థానం దక్కిందని, దీనికి ఆదిలాబాద్ వాసులు గర్వపడాలని అన్నారు. జిల్లాలో గత 60 సంవత్సరాలుగా గణేశ్ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఉత్సవాల ఉద్దేశం ప్రజల మధ్య ఐక్యతను పెంచడం, సాంస్కృతిక చైతన్యం, యువతలో దేశభక్తిని నింపడమేనని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు మన దేశంలోని హిందూ ధర్మ, సంస్కృతి, సాంప్రదాయాలపై దృష్టి సారిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులుపాల్గొన్నారు.

**భారీ బందోబస్తు...**

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పట్టణంలో 2 పికప్ పార్టీలు సమాచారం అందిన వెంటనే ఘటన స్థలాలకు చేరుకోవాలి. రాత్రి రెండు గంటల తర్వాత తిను బండారాల దుకాణాలు తెరిచి ఉండరాదని సూచించారు.





















# గణనాయకా సెలవిక..!

## అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు









■ వెళ్లిరా..వినాయకా ■ కన్నుల పండువగా గణేషుడి నిమజ్జన వేడుకలు ■ ఆకట్టుకున్న శోభాయాత్రలు
■ నృత్యాలతో అలరించిన మహిళలు, యువకులు, చిన్నారులు
■ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, హిందు ఉత్సవ సమితి సభ్యులు
■ నిమజ్జనాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆది దేవుడు వినాయకుని నిమజ్జనం శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో వైభవంగా జరిగింది. ముందుగా వినాయక మండపాలు, దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకం గా అలంకరించిన వాహనాల్లో గణనాథుడి శోభాయా త్రను డప్పుచప్పుళ్ల మధ్య నిర్వహించారు. శోభాయాత్రలో మహిళలు, చిన్నారులు, యువకులు నృత్యాలు చేస్తూ అలరించారు. అర్చకులు, రాజకీయ నాయకు లు, అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు శోభా యాత్రలో పాల్గొన్నారు. పోలీసుల సూచనల మేరకు వినాయకుని వాహనాలను నడిపించారు. అనంతరం కాలేజీ రోడ్డులోని గోదావరి నదిలో వినాయక విగ్రహా లను నిమజ్జనం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు వాలంటీర్లుగా వ్యవహరించారు.

**నృత్యాలు, కోలాటాలు...**

వినాయ నిమజ్జనం సందర్భంగా శనివారం మంచిర్యాల లో వినాయకుని శోభాయాత్రలో చిన్నారులు నృత్యాలతో, మహిళలు కోలాటాలతో సందడి చేశారు. బెల్లంపల్లి చౌరస్తా, హైటెక్ సిటీ చౌరస్తా, ఐబీ చౌరస్తా ప్రధాన కూడళ్ల వద్ద నుంచి కాలేజీ రోడ్డు మొత్తం వినాయకులతో నిండిపోయింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ ప్రకాష్ నేతృత్వంలో సీఐలు, ఎస్ఐలు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

**శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే...**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వినా యక శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాక ర్‌రావు పాల్గొన్నారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో ముఖరాం చౌరస్తాలో నిర్వహించిన శోభాయా త్రలో పాల్గొని వినాయకులను దర్శించుకున్నారు. ఆ యన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌కుమార్ ఉన్నారు.

**ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం**
**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ఇందారం పంచాయతీ సెక్రటరీ సుమన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని భక్తి శ్రద్దలతో పూజించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూట్ మ్యాప్ రూపొందించి, నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచి రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.











# బై.. బై.. గణేషా

హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నిమజ్జన కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగుంది. గణేశ్ విగ్రహాల నిమజ్జనంతో ట్యాంక్ బండ్ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. పదకొండు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను భక్తులు డప్పులు, నృత్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి నిమజ్జనం చేశారు. ట్యాంక్ బండ్‌తో సహా నగరంలోని పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ట్యాంక్‌బండ్ వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు సీఎం రేవంత్ సడెన్ ఎంట్రీ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. కారులో నిల్చొని భక్తులకు అభివాదం చేసి అందరిలో జోష్ నింపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఖైరతాబాద్ తర్వాత పాపులర్ అయిన బాలాపూర్ గణేషుడిని రాత్రి 8 గంటలకు ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేశారు.

## GANESH SPECIAL






























# గణపతి బప్పా పోయిరా..



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్‌లో శనివారం వినాయక నిమజ్జన వేడుకలు అంబరాన్ని అంటాయి. పట్టణంలో 150 విగ్రహాలను ఆయా వార్డుల్లో నెలకొల్పారు. శనివారం వివిధ పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. అలాగే ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని గణనాథ విగ్రహాలను శోభయాత్రగా తరలించారు. పట్టణ వీధుల గుండా సాగి అనంతరం పెద్దవాగులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దవాగులో అధికారులు క్రేన్‌ను ఏర్పాటు చేసి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రతీ విగ్రహానికి పోలీసులు ముందస్తుగానే రూట్ మ్యాప్ ఇచ్చారు. ఈ రూట్ మ్యాప్ ద్వారా విగ్రహాలను తరలించారు. నిమజ్జనం సందర్భంగా వయోబేధం లేకుండా అంతా కలిసి నృత్యాలు చేస్తూ పెద్దవాగు నిమజ్జనం చేశారు.

**వినాయ విగ్రహాల వద్ద ప్రముఖుల పూజలు...**
కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణ ప్రముఖులు పూజలు చేశారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లారీ చౌరస్తాలో ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోసిని మండపంలో పూజలు చేశారు. అనంతరం పెట్రోలు పంపులో గణనాథ మండలి వద్ద భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిచంచారు.

**గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న ఎస్పీ...**
ఆసిఫాబాద్ పట్టణ సమీపంలోని పెద్దవాగు నదిలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పెద్దవాగు వద్ద నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సాంప్రదాయ దుస్తులలో అందరినీ అకట్టుకున్న ఆర్ఎస్పీ**
శనివారం కాగజ్‌నగర్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్ పంపు ఏరియాలో భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులలో కనిపించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అందరినీ ఆకట్టుకున్నారు. గణేష్ నిమజ్జనానికి వచ్చిన భక్తులకు బీఆర్ఎస్ పార్టీ సేవలు అందించింది.

- జలమోహానం.. జన సమ్మోహానం
- అంబరాన్నంటిన గణపయ్య నిమజ్జనం
- ఊరూరా కనుల పండువలా శోభాయాత్రలు
- దారిపొడవునా యువత కేరింతలు
- డప్పుచప్పుళ్లు, నృత్యాల హోరు
- జైబోలో గణేశ్ మహారాజ్‌కీ.. అంటూ నినాదాలు
- ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పూజలు
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు



**ఎమ్మెల్సీ గారు ఏం ప్రసాదం చేశారు?**
కాగజ్‌నగర్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సరదాగా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ కార్యక్రమాలు పక్కపక్కనే నిర్వహించగా, ఇరువురు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అల్పహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఒకరికొకరు ప్రసాదాలు తిని మాట్లాడుకున్నారు.



**గణేష్ నిమజ్జనోత్సవంలో లేడీ అఘోరీ డాన్స్..**
తెలంగాణలో కొద్ది రోజులుగా చర్చనీయాంశంగా మారిన లేడీ అఘోరీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రత్యక్షమైంది. రాత్రి జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటీ పరిధిలోని దుబ్బు గూడ గణేష్ నిమజ్జనంలో స్థానికులతో కలిసి డాన్స్ చేస్తూ కనిపించింది. వివాదాస్పద వ్యాఖ్యలకు కేంద్ర బింధువుగా మారిన ఆమె జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం జిల్లాలో ప్రత్యక్షమవడం అక్కడి స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది.





















# గౌరీసుతుడికి

# ఘన వీడ్కోలు



## అంబరాన్నంటిని నిమజ్జన సంబురం

















# విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా
- ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం కొమురం భీం కాంప్లెక్స్‌లోని పిఎంఆర్‌సి హాల్‌లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడంలో ఉపాధ్యాయుల సహకారం ఎంతో కీలకమైనదని అన్నారు. ఏ రంగంలోనైనా రాణించడానికి గురువు అవసరమని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బదిలీలు, పదోన్నతులు, కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. విద్యార్థుల జీవితానికి దృఢమైన పునాది వేసి భవిష్యత్తులో సమాజం గౌరవించే స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. ఉపాధ్యాయులు వారి గురుతర బాధ్యతను నిర్వర్తించి దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు.

ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తరగతి గది దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, తరగతి గది జ్ఞానాన్ని అందించే కర్మాగారం అని అన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఉమ్మడి జిల్లాల ఆశ్రమ పాఠశాలలలో ఉత్తమ సేవలు అందించిన 64 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శాఖల ఉపసంచాలకులు అంబాజీ, రమాదేవి, జనార్ధన్, ఆర్.సి.ఓ. అగస్టీన్, పివిటిజిఎ.పి.ఓ. మెస్రం మనోహర్, ఉమ్మడి జిల్లాల సంక్షేమ శాఖల అధికారులు, క్రీడా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు పాటుపడాలి

## పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లాలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహారాష్ట్రలోని వార్ధాలో గల సేవాగ్రామ్ సందర్శనకు వెళ్తూ శనివారం ఆదిలాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కాసేపు జిల్లా రాజకీయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, స్థానిక ఎన్నికలు తదితర విషయాలపై చర్చించారు. అనంతరం జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, కంది శ్రీనివాస రెడ్డి లతో కలిసి వార్ధా బయలుదేరి వెళ్లారు.

# జునేర మహివీష్‌కు బెస్ట్ టీచర్ అవార్డు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్‌లోని న్యూ విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న జునేర మహివీష్ ఉత్తమ టీచర్ అవార్డు అందుకొన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రికగ్ నైజేడ్ స్కూల్ మ్యానేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బెస్ట్ టీచర్ అవార్డును అందజేశారు.జునేర మహివీష్‌కు బెస్ట్ టీచర్ అవార్డు రావడంతో పాఠశాల యాజమాన్యంతో ఉపాధ్యాయ వర్గం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోషకులు అభినందించారు.




# మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు అన్నారు. శనివారం మండ లంలోని బెంం డార డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సంకల్ప్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు దేశంలో అణిచివేతకు గురవుతున్న వర్గాలలోని మహిళల కోసం రాజ్యాంగంలోని చట్టాల ద్వారా కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించిందని తెలిపారు. వరకట్న వేధింపులు. బాల్యవివాహాలు. ఫోక్సో. మహిళల అక్రమ రవాణా. లింగ సమానత్వం. ప్రాథమిక హక్కులతో పాటు నూతనంగా అమలులోకి వచ్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని. అంతరిక్షం వరకు వెళ్లే ఆత్మస్థైర్యం. ఓర్పు మహిళలకు సొంతమని ఆయనకొనియాడారు.



అక్షరాస్యత. పాలన. రాజకీయ్. సామాజిక.ఆర్థిక రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తూ మహిళాలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ దేవేందర్, వాంకిడి కళాశాల ప్రిన్సిపల్ చంద్రయ్య తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# కవిత ఎమ్మెల్సీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు

- కేసీఆర్ డిసైడయ్యారని టాక్
- ఇటీవలే ఎమ్మెల్సీ పోస్టుకు కవిత రిజైన్
- ఈ స్థానానికి బైపోల్ వచ్చే ఛాన్స్
- ఇంకా ఆమోదం పొందని కవిత రాజీనామా..





**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)** తెలంగాణలో మరో ఉప ఎన్నిక రానుంది. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఆ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత ఇటీవల రాజీనామా చేయడంతో త్వరలోనే ఆమె ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక ఖాయమని తెలుస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కవిత బీఆర్ఎస్ నేతలతో విభేదించి ఆ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ కార్యాలయానికి పంపించారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. దీంతో కవిత రాజీనామా ఆమోదం పొందితే రాష్ట్రంలో మరో ఉపఎన్నిక అనివార్యంగా మారనుంది. ప్ర స్తుతం రాష్ట్రంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ తప్ప నిసరయింది. ఈ మేరకు ఎన్నిక నిర్వహించేందుకు ఈసీ ఇప్పటికే కసరత్తు వేగవంతం చేసింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ రెండు ఎన్నికల చుట్టు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయం నడుస్తున్న క్రమంలో కవిత రాజీనామా ఎపిసోడ్ పొలిటికల్గా హీట్ పెంచింది. అయితే కవిత రాజీనామాను చైర్మన్ ఆమోదించినా ప్రస్తుతం స్థానిక సంస్థల్లో పాలక మండళ్లు లేనందున ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి పాలక మండళ్లు కొలువుదీరాకే ఈ బైపోల్ నిర్వహించే అవకాశం ఉంటుంది. స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత వచ్చే ఉప ఎన్నిక టికెట్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చే అవకాశ మున్నట్లు తెలుస్తోంది.